సాక్షి చిత్తూరు

ఆదివారం । 29 । జనవరి । 2023



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.54,000
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,100
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.70,000
రిటైల్ వెండి గ్రాము రూ.73

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	31	19
తిరుపతి	31	21
తిరుమల	27	17
గూడూరు	32	23
నగరి	32	22



రూ.10 లక్షల విరాళం

తిరుమల: ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున వారి ప్రతినిధి తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర శనివారం రూ.10 లక్షలను ఎస్వీబీసీ ట్రస్టుకు విరాళంగా ఇచ్చారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9440901331 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
నగిరి	రూ. 680/-	పలమనేరు	రూ. 850/-
గంగాధర నెల్లూరు	రూ. 575/-	కుప్పం	రూ. 865/-
చిత్తూరు	రూ. 935/-	పుంగనూరు	రూ.1,025/-
పూతలపట్టు	రూ. 640/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

3న స్థానిక సంస్థల ఉప ఎన్నికలు

చిత్తూరు కార్పొరేషన్: ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల పదవుల భర్తీకి ఫిబ్రవరి 3న పరోక్ష ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం గెజిటెడ్ ఆఫీసర్లను కలెక్టర్ నియమించారన్నారు. రామకుప్పం ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కలికిరి వైస్ ఎంపీపీ ఎన్నిక ఇప్పటి వరకు నిర్వహించలేదని, గతంలో ఎంపిక కోరం లేక ఆగిపోయిందన్నారు. పూతలపట్టు వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి, చిత్తూరు మండల కో–ఆప్షన్ సభ్యుడు ఖలీల్ మృతి చెందడంతో ఆ స్థానాలను భర్తీ చేయనున్నట్టు చెప్పారు. దీంతో పాటు శాంతిపురం మండలం రాళ్లబాడుగూరు ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుందన్నారు. 30లోపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. ఫిబ్రవరి 3న ఉదయం 11 గంటలకు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఉప సర్పంచ్‌లను ఎంపికకు ప్రత్యేక సమావేశం నిర్వహించి సభ్యులు చేతుల ఎత్తి వారిని ఎన్నుకుంటారన్నారు. కో–ఆప్షన్ సభ్యుడి ఎంపిక కోసం అదే రోజు ఉదయం 10 గంటలకు నామినేషన్ స్వీకరణ, ఉపసంహరణ, పరిశీలన అనంతరం సాయంత్రం లోపు గెలిచిన అభ్యర్థి వివరాలను ప్రకటించనున్నట్లు వివరించారు. పరోక్ష ఎన్నికల కారణంగా ఎన్నికల కోడ్ వర్తించదన్నారు.


11న జాతీయ లోక్ అదాలత్



మాట్లాడుతున్న డీఆర్‌ఓ రాజశేఖర్

చిత్తూరు కలెక్టరేట్ : సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు డీఆర్‌ఓ రాజశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో పబ్లిక్ ప్రాసిక్యూటర్, తహసీల్దార్, పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఆర్‌ఓ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి ఈ నెల 21న చిత్తూరు, తిరుపతి, రాయచోటి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమావేశం నిర్వహించారన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించి వివిధ సమస్యలపై కోర్టుల్లో నడుస్తున్న కేసుల్లో కొన్నింటిని నేషనల్ లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం చేసుకోవచ్చన్నారు. దీనివల్ల కక్షిదారులకు సమయం వృథా కాదన్నారు. తహసీల్దార్లు వారి పరిధిలోని కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని ఆదేశించారు. కేసులకు సంబంధించి ఇరుపక్షాలు సమ్మతిస్తే అక్కడికక్కడే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ప్రజలకు దండోరా ద్వారా, సచివాలయంలోని సిబ్బంది కక్షిదారుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్లు వాసుదేవన్, వెంకటేశ్వరన్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఎస్‌ఈబీ ఏఎస్పీగా శ్రీలక్ష్మి



చిత్తూరు అర్బన్: చిత్తూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏఎస్పీగా కె.శ్రీలక్ష్మి నియమితు లయ్యారు. చిత్తూరులో ఎస్‌ఈబీ సహాయ కమిషనర్‌గా పనిచేస్తున్న సీహెచ్.మధుమోహన్‌రావును నంద్యాల ఎస్‌ఈబీకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నెల్లూరు ఏఎస్పీ శ్రీలక్ష్మిని చిత్తూరు ఎస్‌ఈబీకి బదిలీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 14 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 59,695 మంది స్వామివారిని దర్శించుకోగా 30,286 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కానుకల రూపంలో హుండీలో రూ.4.06 కోట్లు సమర్పించారు. శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది.



తిరుమాడ వీధుల్లో సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న మలయప్ప





దేవదేవుడు

- తిరుమలలో వైభవంగా రథసప్తమి
- ఏడు వాహనాలపై విహరించిన మలయప్ప
- ఒక్కరోజు బ్రహ్మోత్సవానికి పోటెత్తిన భక్తులు
- ఆకట్టుకున్న బాలమందిరం విద్యార్థుల ప్రదర్శన

తిరుమల: ఒక్కరోజు బ్రహ్మోత్సవంగా ప్రసిద్ధి పొందిన రథసప్తమి వేడుకలను శనివారం తిరుమలలో అత్యంత రమణీయంగా నిర్వహించారు. పదహారు గంటల్లోనే ఏడు వాహనాలపై మలయప్ప విహరిస్తూ భక్తులను కటాక్షించారు. సూర్యప్రభ, చంద్రప్రభ, గరుడ, హనుమంత, చిన్న శేష వాహనాలపై స్వామివారు ఊరేగగా.. కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై శ్రీదేవి, భూదేవితో కలిసి విహరించారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి తిరుమలేశుని దర్శించి తరించారు.





సూర్యప్రభ వాహన సేవలో సీఎస్ జవహర్‌రెడ్డి దంపతులు, టీటీడీ చైర్మన్ సతీమణి స్వర్ణలత, జేఈఓ

దివ్య తేజం..భక్తజన పరవశం

రథ సప్తమి పర్వదినాన వాహన సేవలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జామున 5.30 గంటలకు ప్రారంభమైన సూర్యప్రభ వాహన సేవ గంట తర్వాత ఉత్తర మాడవీధి ప్రారంభానికి చేరుకుంది. ఉదయం 6.50 గంటలకు ఐదు నిమిషాల పాటు సూర్య కిరణాలు స్వామివారి పాదాలను స్పృశించాయి. భానుడినే వాహనంగా మలుచుకున్న దివ్యతేజోమూర్తి మలయప్పను భక్తులు దర్శించుకుని తన్మయత్వం చెందారు. వాహనం నిలబడిన చోట ఉత్సవ మూర్తికి భక్తులు హారతులు పట్టారు. ఉదయం 7.45 గంటలకు సూర్యప్రభ వాహనం ముగిసింది. తర్వాత 9 గంటలకు చిన్న శేషవాహన సేవ ప్రారంభమైంది. మార్గమధ్యంలో సర్కారు హారతులు మాత్రమే అనుమతించి కేవలం 50 నిమిషాల్లోనే ఊరేగింపు ముగించారు.



వాహన సేవలో నృత్యం చేస్తున్న కళాకారులు

ఆదిత్య హృదయం.. సూర్యాష్టకం

రథసప్తమి పర్వదినం సందర్భంగా సూర్యప్రభ వాహనసేవలో టీటీడీ శ్రీవేంకటేశ్వర బాలమందిరంలో చదుకుంటున్న వంద మందికి పైగా విద్యార్థులు ఆలపించిన 'ఆదిత్యహృదయం', 'సూర్యాష్టకం' సంస్కృత శ్లోకాలు భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తాయి. ఉత్తర మాడ వీధిలోకి సూర్యప్రభ వాహనం వచ్చిన తర్వాత విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు పఠించారు. గతంలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాల్లోనూ విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర సంస్కృత శ్లోకాలు ఆలపించి ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్.జవహర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, జేఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, ఎఫ్ఏసీఏఓ బాలాజీ, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఈఓ రమేష్‌బాబు ఇతర టీటీడీ అధికారులు ఈ వాహన సేవల్లో పాల్గొన్నారు.

కోలాహలంగా గరుడ సేవ

ఉదయం 11గంటలకు గరుడ వాహన సేవ కోలాహలంగా సాగింది. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన హనుమంత వాహనం సరిగ్గా రెండు గంటలకే ముగించారు. అనంతరం మధ్యాహ్నం 2.20 గంటలకు సుదర్శన చక్రతాళ్వార్ శ్రీవారి సన్నిధి నుంచి ఊరేగింపుగా వరాహస్వామి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ వైదిక కార్యక్రమాలు పూర్తిచేసిన తర్వాత పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు కల్పవృక్ష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్ప పురవీధుల్లో విహరించారు. 6 గంటలకు సర్వభూపాల వాహనం, చివరగా రాత్రి 8గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప కటాక్షించారు.



చక్రస్నానానికి పోటెత్తిన భక్తజనం

2 లక్షల మందికిపై భక్తుల రాక

ఈ సారి రథసప్తమికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున 5.30 గంటలకు ప్రారంభమైన సూర్యప్రభ వాహన సేవకు ముందుగానే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంతానికి చేరుకున్నారు. వాహనసేవల్లో సుమారు 2 లక్షల మందికి పైగా భక్తులు పాల్గొన్నట్టు అధికారులు అంచనా వేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కళా ప్రదర్శనలు



రథసప్తమి సందర్భంగా నిర్వహించిన సంగీత, సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో కర్ణాటక రాష్ట్రం ఉడిపి డప్పు వాయిద్య కళాకారుల విన్యాసం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. కోలాటాలు, చెక్క భజనలు, వివిధ దేవతామూర్తుల వేషధారణల్లోని కళాకారుల అభినయం భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తింది.

పెద్ద ఎత్తున ఆహార పొట్లాల పంపిణీ



భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ

రథసప్తమి సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధులు, దర్శనం కోసం వేచి ఉన్న క్యూల్లోని భక్తులకు లక్షకుపైగా ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. పులిహోర, సాంబారు అన్నం, పెరుగు అన్నం, ఉప్మా, పాలు, టీ, కాఫీ, మజ్జిగ సరఫరా చేశారు. టీటీడీ క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి ఆలయ వీధులు, క్యూలు తిరుగుతూ అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



సూర్యప్రభ వాహనంపై తేజోమయుడు



చిన్న శేష వాహన సేవ



గరుడ వాహనంపై మలయప్ప



హనుమంత వాహన సేవ



కల్పవృక్ష వాహనంపై స్వామి, అమ్మవార్లు



సర్వభూపాల వాహన సేవ



చంద్రప్రభ వాహనంపై శ్రీనివాసుడు

బాల్యవివాహాల నిరోధానికి కృషి

- సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో బాల్యవివాహాల నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. బాల్యవివాహాల నిర్మూలనపై శనివారం క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, దీనిని ఆ ప్రాంతాల్లో గల కారణాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులు, వైద్య శాఖ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. డ్రాపౌట్లు ఉన్నపక్షంలో వారి తల్లిదండ్రుల వద్ద స్థితిగతులేమిటో తెలుసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

అలాగే పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసేందుకు తల్లిదండ్రులు, పిల్లలకే కాకుండా మత పెద్దల ద్వారా మరింత ఎక్కువ మందికి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, డీఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, డీఈఓ విజయేంద్రరావు, ఐసీడీఎస్ పీడీ నాగశైలజ తదితరులు పాల్గొన్నారు.

పుర వీధుల్లో గణనాథుని విహారం



పల్లకిలో విహరిస్తున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గ్రామవీధులలో విహరించారు. శనివారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి, బుద్ధి సమేత గణనాథుని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు చేసి పల్లకిలో కొలువుదీర్చారు. మంగళ వాయిద్యాల హోరు నడుమ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. పూజాది కార్యక్రమాలకు కాకర్లవారిపల్లెకు చెందిన దివంగత నాదముని నాయుడు కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

సచివాలయం/GROUP-II
S.I/ కానిస్టేబుల్స్
FREE DEMO - TODAY @ 9.00 AM
నారాయణ 7337202177 8978465559

జూనియర్ కాలేజ నడుపుటకు ఆసక్తి గల వారు కావలెను
YSR జిల్లా, వీరపునాయునిపల్లె మండలంలో 1973లో స్థాపించి అన్ని వసతులు గల ఏకైక జూనియర్ కాలేజిని నడుపుటకు ఆసక్తి, అనుభవం, స్థోమత గల వారు సంప్రదించండి.
Cell : 94409 81141

సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి రోజా


సింహాద్రి అప్పన్నను దర్శించుకుంటున్న మంత్రి ఆర్కేరోజా

నగరి : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా శనివారం విశాఖ సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని అప్పన్నను దర్శించుకున్న ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. మంత్రికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ఆశీర్వచనం పలికారు.

ఆర్టీసీ వైస్ చైర్మన్‌ను కలిసిన నేతలు


విజయానంద రెడ్డిని కలిసి సత్కరిస్తున్న నేతలు

వెదురుకుప్పం: ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానంద రెడ్డిని మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయయకులు కలిశారు. శ్రీరంగరాజపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకమైన సందర్భంగా చైర్మన్ ఎస్. మునస్వామి, జెడ్పీటీసీ సుకుమార్, ఎంపీటీసీ భాస్కర్‌తో పాటు పలువురు నాయకులు శనివారం ఉదయం చిత్తూరులోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పేట ధనంజయరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టి సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కామసాని పద్మనాభరెడ్డి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ నారాయణరెడ్డి, గాండ్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేలిపాటి పురుషోత్తం, ఏఎంసీ డైరెక్టర్ రాణెమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గురవారెడ్డి, యువత మండల అధ్యక్షుడు నరేష్ రెడ్డి, సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Apollo Pharmacy
WALK -IN - INTERVIEW
రీటైల్ ఫార్మసీ రంగంలో దేశంలో అగ్రగామి సంస్థ
ఫార్మసీ ట్రైనీ & ఫార్మసిస్ట్‌లు కావలెను.(ట్రైనింగ్ & జాబ్ ఇవ్వబడును)
అర్హత : SSC/ Inter/ Any Degree / D.Pharmacy / B.Pharmacy /M.Pharmacy
వయస్సు : 18 సం॥ నుండి 30 సం॥ వరకు
ఉద్యోగం చేయు ప్రదేశం : తిరుపతి , చిత్తూరు, నెల్లూరు, కడప
వేతనం మరియు ప్రయోజనాలు : జీతం రూ.20,000 వరకు మరియు ఇన్సెంటివ్స్, బోనస్, PF, ESI , ఇంక్రిమెంట్స్, గ్రాట్యుటీ, ప్రమోషన్, ఇన్సూరెన్స్, వీక్లీఆఫ్.
Apply through Online SCAN QR Code
Use the weblink to apply For APOLLO JOBS.
Careers Landing page: https://careers.apollopharmacy.app
Contact: 91546 95289 91543 01852 91212 93125
వాక్-ఇన్-ఇంటర్వ్యూ ఇన్ తిరుపతి :Apollo Pharmacy, Opp: Palani Theatre, RC Road, Annamaiah Circle, Tirupati

అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై మండిపాటు


–చిత్తూరు జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఖండన



సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ విశ్రాంత ఉద్యోగుల సంఘ నేతలు

చిత్తూరు రూరల్: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పోలీసులను ఉద్దేశించి బూతులు మాట్లాడడం సరికాదని చిత్తూరు జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు మురళి మండిపడ్డారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆ సంఘ సభ్యులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. కుప్పంలో నారా లోకేష్ పాదయాత్రలో అచ్చెన్నాయుడు పోలీసు శాఖ మీద చేసిన వ్యాఖలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమన్నారు. అయితే పాదయాత్రకు సంబంధించి చిత్తూరు జిల్లా పోలీస్ అధికారులు కేటాయించిన సిబ్బందిపై ఆయన నోరు పారేసుకోవడం, ఆయన వాడిన అసభ్యకర పదజాలం అభ్యంతకరమని ఆక్షేపించారు. తన 40 ఏళ్ల సర్వీసులో ఏ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడూ పోలీసులను ఇంత అసభ్యంగా తూలనాడిన దాఖలాలు లేవన్నారు. ఆ యాత్రలో మహిళా పోలీసులు ఉన్నారనే విచక్షణ కూడా లేకుండా పోలీసులను కించపరిచేలా ఆయన మాట్లాడటం చూస్తే సభ్యతా సంస్కారాలు ఏపాటివో ఇట్టే తెలుస్తోందన్నారు. ఇకనైనా అచ్చెన్నాయుడు నాలుకను అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. సమావేశంలో సభ్యులు మునిరాజులు, వేణు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గజ ఈత!


జలకాలాటలలో/గలగల పాటలతో/ ఏమి హాయిలే హలా- అనే లెవెల్లో ..గజరాజులు కేరింతలు కొట్టాయి. శనివారం వాటి ఉల్లాస సల్లాపాలకు మండలంలోని చింతామాకులపల్లె గ్రామ చెరువు కేంద్రమైంది. పంటలపై దాడులకు విరామమిచ్చాం.. అన్నట్లు తోటకనుమ అటవీ ప్రాంతం నుంచి వచ్చిన రెండు ఏనుగులు ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చెరువులో జలక్రీడతో, ఘీంకారాలతో హల్‌చల్ చేశాయి. వాటి జలకాలాట వినోదాన్ని చూసేందుకు ప్రజలు ఉత్సాహం చూపారు. ఒకవేళ ఏనుగులు చెరువులోంచి తమవైపు వస్తే పరుగులు తీయడానికి సిద్ధమయ్యే ఒకింత భయం..భయంగా..ఆనందంగా వాళ్లు ఎంజాయ్ చేశారు. పలువురు సెల్‌ఫోన్లలో వాటి వీడియో తీశారు. అయితే ఏనుగులు జలక్రీడల అనంతరం ప్రజలను పట్టించుకోలేదు. తిరిగి నాయకనేరి అటవీ ప్రాంతం వైపు మరలిపోయాయి. - వి.కోట

శిక్షణతో స్వయం ఉపాధి -గ్రామీణ యువతతో కేంద్ర బృందం


నిరుద్యోగ యువతతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

చిత్తూరు అగ్రికల్చర్: శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కేంద్ర బృంద సభ్యులు శిశిర్ కుమార్ సాహు, సత్యబ్రాత్‌మెహరా సూచించారు. స్థానిక టీటీడీసీ భవనంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధిపై డీఆర్‌డీఏ నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని శనివారం కేంద్ర బృందం సందర్శించింది. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతతో సభ్యులు మాట్లాడారు. అనంతరం శిక్షణ సంస్థలోని డొమైన్ రిటైల్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ వసతి గదులను, అపోలో మెడ్ స్కిల్స్ సంస్థ ఇస్తున్న శిక్షణ పరిశీలించారు. సమీపంలోని పాలశుద్ధీకరణ కేంద్రాన్ని సందర్శించారు. పాల సేకరణ గురించి డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ తులసి, జాబ్స్ జిల్లా మేనేజర్ సరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన లారీ

పూతలపట్టు : మండలంలోని జాతీయ రహదారిలో బూసిపల్లె వద్ద శనివారం వరిపొట్టు లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. ఓవర్‌లోడు కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు చెప్పారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ కార్యకర్తల చేరిక



పాపానివారిపల్లెలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు, నూనెగుండ్లపల్లెలో టీడీపీ కార్యకర్తలను వైఎస్సార్‌సీపీకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాబు

బంగారుపాళెం: మండలంలోని సంక్రాంతిపల్లె పంచాయతీ నూనెగుండ్లపల్లె, పాపానివారిపల్లె గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన 30 కుటుంబాలు శనివారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాపానివారిపల్లెలో ఉప సర్పంచ్ శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, నూనెగుండ్లపల్లెలో రవిచంద్ర, రుషేంద్ర, నాగరాజ కుటుంబాలతో పాటు మరో 7 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరినట్లు చెప్పారు.

దొంగలు పడ్డారు

పుంగనూరు: ఇంటి తాళం పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం స్థానిక సుల్తాన్‌సాహెబ్ వీధి వెలుగులోకి వచ్చింది. ఇక్కడ నివాసం ఉంటున్న ప్యారీజాన్ ఇంటికి తాళం వేసి ఊరెళ్లింది. ఇదే అవకాశంగా దొంగలు శుక్రవారం అర్ధరాత్రి ఆమె ఇంటినో చూపు చేశారు. తాళం పగులగొట్టి ఇంటోకి ప్రవేశించారు. ఐదు బంగారు ఉంగరాలు, ఒక బ్రేస్‌లెట్, ఒక చైను చోరీ చేశారు. ఉదయం ఆమె తిరిగి ఇంటికి రాగా చోరీ ఉదంతం వెలుగులోకి వచ్చింది. దాదాపు సుమారు 45 గ్రాముల బరువు గల నగలు చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఎస్ఐ మోహన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు రూ.లక్ష వితరణ


కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు

చిత్తూరు కలెక్టరేట్ : చిత్తూరుకు చెందిన ఐఎంఏ సభ్యులు డాక్టర్ నారాయణరెడ్డి, రమణారెడ్డి క్షయ వ్యాధిగ్రస్తుల కోసం లక్ష రూపాయల చెక్కును శనివారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, క్షయ వ్యాధిగ్రస్తుల కోసం ముందుకు రావడం మంచి పరిణామమని అభినందించారు.

మోటార్ సైక్లిస్టులకు తీవ్రగాయాలు


గాయపడిన సందీప్

పూతలపట్టు: రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్రగాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం..వడ్డేపల్లెకు చెందిన నితిన్, సందీప్ తమ గ్రామం నుంచి పూతలపట్టుకు బైక్ మీద వస్తుండగా మితిమీరిన వేగానికి అదుపు తప్పారు. డ్రమ్‌ను ఢీకొన్నారు. ఇంతలో వెనుక నుంచి వస్తున్న బస్సు వారిని ఢీకొంది. సందీప్‌కు తీవ్రగాయాలయ్యాయి, నితిన్‌కు స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

కుక్కల దాడిలో దుప్పి పిల్ల మృతి

పలమనేరు: కుక్కల దాడిలో దుప్పి పిల్ల మరణించిన సంఘటన అయ్యంరెడ్డిపల్లె సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు..గ్రామ సమీప అడవినుంచి దుప్పి పిల్ల ఒకటి గ్రామ శివారు ప్రాంతానికి వచ్చింది. దానిని గమనించిన కుక్కలు దాడి చేయడంతో అది తీవ్రంగా గాయపడి మరణించింది. ఇది తెలుసుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్, బీట్ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించారు. దుప్పి పిల్ల కళేబరానికి పోస్టుమార్టం అనంతరం ఖననం చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■Course: 10th, +2, UG, PG, Diploma, B.Tech, M.Tech, URE Trust. 9246998673 nnrao9719@gmail.com only discountiued student's

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION
■ B.A, B.Com (Gen./Comp.Sci.) B.Sc (All), M.Sc (All), M.A (All), MBA, M.Sc (Comp.Sci.)Diploma (MLT, Dialysis, OTT, Radiology),B.Sc(MLT, OTT, RIT), Regular / Distance for Admission. 9494873721.

Real Estate

FLAT FOR SALE
■తిరుపతి-రేణిగుంట రోడ్డు behind Hyundai Car Show Room, 3వ అంతస్తు, 2 BHK, తూర్పు ముఖము, ఫుల్ ఫర్నిష్డ్, కార్ పార్కింగ్, తూర్పున 40' అడుగుల రోడ్డు, పడమర 120 అడుగుల రోడ్డు & అపార్ట్‌మెంట్ చుట్టు ప్రక్కల Open Space, మినరల్ వాటర్ కనెక్షన్. సెల్: 8500049938.

■ కమర్షియల్ ఫ్లాట్ నెంబర్ 110-920 Sft ఈస్ట్‌ఫేస్-గాయత్రి టవర్స్ అపార్ట్‌మెంట్, వాసన్ కంటి ఆసుపత్రి బిల్డింగ్, తిరుపతి. సంప్ర: 8897 64 1616.

■Ready to Occupay: తిరుపతి S.V.అగ్రికల్చరల్ కాలేజీకి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్‌తో నిర్మించిన సిద్దార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 9652430332, 9700801226.

■2BHK & 3 BHK Flat for Sale in GO's Colony, Upadhyaya Nagar, Near Vaikuntapuram Arch, ✆ 86394 24003, 98664 09253.

■కపిలతీర్థంకు అతి సమీపంలో తిరుపతి NGO's కాలనీలో New Appartment లో 2 BHK Flats అమ్మకానికి కలవు. (No Brokers Pls) సంప్ర: 630 461 0041.

■2BH flat for sale. మహిళ యూనివర్సిటీ ఉప్పరపల్లి మెయిన్‌రోడ్ gated కమ్యూనిటీ ఫ్లాట్స్ sft కాస్ట్:4500/-ఫస్ట్ 5కస్టమర్ offer :3999/- cont:అంజనాద్రి ప్రాజెక్ట్ 9063876473.

HOUSE FOR SALE
■తిరుపతి, కొర్లగుంట శ్రీవారి హైస్కూల్ దగ్గర 16x57=25.5 అం. పడమర ముఖంగల ఇల్లు అమ్మకమునకు కలదు. ధర: 62 లక్షలు, ✆ 94402 44853.

■ఇల్లు అమ్మబడును : గూడూరు జామియా మసీదు వీధిలోని 166 Sq.Yards (22 అంకణములు) ఇల్లు అమ్మబడును. అంకణము: 1,70,000/-. 95504 34563, 94931 84752.

LEASE
■Godown for Lease. చిత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్, RLN కళ్యాణ మండపం ప్రక్కన 40x90 చ.అ. గోడౌన్ ఫస్ట్ ఫ్లోర్, గ్రౌండ్ ఫ్లోర్‌లో విడివిడిగా బాడుగకు కలదు. 9652354446.

PLOTS FOR SALE
■ Spot Registration Plots for Sale (Investment & Ready for Construction), Final Approved, Best Service,Best Price. ✆ 9000637999.

■ తిరుపతి, రేణిగుంట రోడ్డులోని గొల్లవాని గుంట నందు 40 అంకణాలు కల్గిన East Face Plot అమ్మబడును. సంప్రదించండి సెల్: 9393627572.

■ కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. తిరుపతి, మంగళం రోడ్డు, 150 అ.ల రోడ్, కమర్షియల్ ప్లాట్ 968 అ.ల, ఉత్తర ముఖం అమ్మబడును. S.V.ఇంజనీరింగ్ దగ్గర, ✆ 99482 00082.

■DTCP Approved 2012 Layout on Main Road, Few Prime Plots 30/60 Ankanams Outright Sale Immediately Backside IISER & Near IIT, Yerpedu, 9741077440.

■తిరుపతి ఏర్పేడుIIT,IISER,సిల్క్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ,అడిడాస్ షూ కంపెనీ, సోమాని టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగఅవకాశాలు వస్తున్న నేషనల్ హైవేకు ఆనుకొనిCC/BTరోడ్స్,ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. 9848024768.

■ తూర్పు ముఖం, తుడా అప్రూవ్డ్, 80 అం.లు కలెక్టర్ ఆఫీస్ దగ్గర, చెన్నై-బెంగళూరు హైవే దగ్గర, తిరుచానూరు, తిరుపతి, అం. 1 లక్ష ✆ 9154909141.

■ విద్యానగర్ కాలనీకి అతి సమీపంలో ఇంటి ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 7075488678.

■తిరుపతి ఎయిర్‌పోర్ట్, విశ్వతమాల TCL Company ప్రక్కన, M.G.Brothers Layout నందున 50అం.లు కల్గిన East Face Plot అమ్మబడును. సంప్ర: 99083 40438.

■తిరుపతి సి.రామాపురం లీలాకృష్ణ గార్డెన్స్ లో తుడా అప్రూవ్డ్ ప్లాట్ & నగరి- తిరుత్తణి హైవే గ్రాండ్ వరల్డ్ ఎదురుగా వెంచర్‌లో ప్లాట్ అమ్మబడును. ✆ 9490865096.

సాక్షి క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు

TO-LET
■తిరుపతి,రేణిగుంట రోడ్డులో Royal Enfiled షోరూం ప్రక్కన 2800 Sqft గ్రౌండ్ ఫ్లోర్, 1st ఫ్లోర్ 2800 Sqft గల బిల్డింగ్ కమర్షియల్ పరంగా, బ్యాంకులకు, షోరూంలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9441044164

WANTED
■ తిరుపతి, తిరుపతి పరిసర ప్రాంతాలలో 120 to 200 అం. కావలెను. డెవలప్‌మెంట్ కొరకు ప్లాటు ఇవ్వదలచినవారు సంప్ర: 9700370552, 9515661900.

■ఎగ్రేసేల భూమి కొనుటకు కావలెను. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూల్ జిల్లాలలో, తక్కువ ధరలో 50 నుండి 500 ఎకరముల వరకు భూమి కావలెను. ✆ 81212 66239

Services

FOR SALE
■కొత్త కంప్యూటర్లు 18వేల-35వేల వరకు. 1సం. వారంటీతోఉద్యోగస్తులకు.ITపేయర్స్‌కి50%ఇన్‌స్టాల్‌మెంట్స్,సెకండ్స్‌కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ అమ్మబడును.సర్వీసింగ్ చేయబడును.పాతవి అప్‌గ్రేడ్‌కొనబడును.S.V.కంప్యూటర్స్,తిరుపతి, 8317509381.

■సెకండ్స్ కంప్యూటర్, మానిటర్,కీబోర్డ్, మౌస్, స్పీకర్లు, టేబుల్‌తో సహా అమ్మబడును. ఓవర్ గోయింగ్ అబ్రాడ్-11వేల రూ. సంప్ర: S.V.కంప్యూటర్స్,తిరుపతి,✆ 8317509381.

■Laptop for Sale. HPల్యాప్‌టాప్. i3/4GB రామ్/1 TB HD/6th Gen/బ్యాగ్, గుడ్ కండీషన్, ఓవర్ గోయింగ్ అబ్రాడ్. 28 వేల రూ. సంప్ర: S.V.కంప్యూటర్స్, తిరుపతి, ✆ 8317509381.

డిస్కౌంట్ సేల్స్
■ Reddy's Pharmacy, Opp.Vijaya Diagnostic, Tirupati లో అన్ని రకాల మందులపై 10% to 20% డిస్కౌంట్, సర్జికల్& ఎమర్జెన్సీ మెడిసన్స్ హోం డెలివరి కలదు. ✆ 94413 49339.

బంగారం కొనబడును
■బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ.: 90/-
Contact 9705444178 9951602970

ASTROLOGY
■ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్ : 99666 68659, www.icasindia.org

■శ్రీ అమ్మవారిపూజారి, ఎటువంటి సమస్యనైనా ఫోన్‌లోనే జ్యోతిష్యం చెప్పబడును. ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, లక్ష్మీనివాస, విద్య ఉద్యోగం, ఆరోగ్యం, సంతానం, వశీకరణం, భార్యభర్తల గొడవలు మె॥ వాటికి 8రోజుల్లో పరిష్కారం. సెల్ : 9177077712

BEAUTY CARE

WANTED
■Blossoms Beauty Parlour నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ బ్యూటీషియన్స్ వెంటనే కావలెను. సంప్రదించండి సెల్: 77 020 89 369.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ మంచి ఆదాయంతో పాటుగా గుర్తింపు, గౌరవం మరియు Work Satisfaction కోసం వెతుకుతున్న ఉత్సాహవంతులకు ఒక చక్కని అవకాశం. వివరాలకై సంప్రదించండి: 9392364542

MARRIAGE CONSULTANCY
వధువు కావలెను
■ రెడ్డి 29yrs/5'.11"/ బిజినెస్ చేస్తూ సం.కు 10 లక్షలు సంపాదిస్తూ 2 కోట్ల ఆస్తి గల వరుడుకు రెడ్డి, యాదవ కులంలో కుజ దోషం కల్గిన వధువు కావలెను. ✆ 7893470717.

HEALTH CARE

CARDIOLOGY
■డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2డిఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఐంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183.

CHEST PHYSICIAN
■డా॥బి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజాగన్నాథ్‌అలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు. ఆస్తమా, ఆయాసం, నెమ్ము, దగ్గు, TB, కోవిడ్ సమస్యలకు సంప్ర:రెడ్డి &రెడ్డి కాలని,తిరుపతి, 9441174811.

■డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలెర్జీ & చెస్ట్ హాస్పిటల్.రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణి జ్యువలరీ వీధి,తిరుపతి, 0877-2254208, 9441486168.

DIABETOLOGIST
■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి., జ్వరాలు, ఆత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి., పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటీస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

■ షుగర్,సరాలు, రక్త పరీక్షలు,ప్రతిరోజు 12 -3P.M వరకు100లకే చేయబడును. డా.బి.కోటేశ్వర రావు, తిరుపతి,డయాబెటిస్‌సెంటర్,భవానీనగర్,Opp. ఆంజనేయస్వామిగుడి,TPT, 984924 7061,2288555.

■డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., [illegible] స్కిన్ స్పెషలిస్ట్, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి., థైరాయిడ్, కాళ్ళవాపులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును. హర్షితహాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

DIAGNOSTIC CENTER
■మోడర్న్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్స్, విటమిన్స్, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఇకో,ఐయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962

EYE CARE CENTRE
■ డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, MS (Oph).సప్తగిరి ఐ కేర్ సెంటర్,148-ఎఫ్,తిరుమల బైపాస్‌రోడ్డు తిరుపతి. కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు,ఆపరేషన్లు& జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్న వారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును.వీరు(Madurai),Bangalore,Hyd,చెన్నైలో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Employees కు రీ ఇంబర్స్‌మెంట్ EHS/ఆరోగ్యశ్రీ ✆ 98490 12366, 2280488,సం॥వేళలు సా. 3 to 9P.M

GASTROENTEROLOGIST
■ డా. S.హరినాథరెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&జనరల్‌సర్జన్,ఎండోస్కోపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్ బ్లాడర్ లో రాళ్ళు,హెర్నియా,హైడ్రోసీల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలకు, గర్భాశయ & అండాశయ గడ్డలకు, డయాబెటిక్ ఫుట్ (పాదముల)సమస్యలన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST
■డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీ, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

RHEUMATOLOGY
■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

TOURS & TRAVELS
■ నాలుగు జ్యోతిర్లింగాల యాత్ర: రేణిగుంట నుండి సవరేట్ రైల్వే స్లీపర్ కోచ్‌లో 13.02.23 యాత్ర ప్రారంభం. ఉజ్జయిని, ఓంకారేశ్వర్, అహ్మదాబాద్, ద్వారక & సోమనాథ్ సందర్శనం 9 రోజులు యాత్ర. పి.వెంకటేశ్వర్లు, 9182441403, 7799396595.

Wanted

■ శ్రీ విది డైరీ, తిరుపతి సేల్స్ ఆఫీసు వారికి 1. మిల్క్ పార్లర్ నందు పాలు, పాల పదార్థములు సేల్స్ చేయుటకు ఇంటర్ పాసైన వారు కావలెను. జీ. 15,000& వసతి ఇవ్వబడును. 2. రాత్రి నందు హెల్పర్స్‌గా పనిచేయుటకు 10th పాసైన వారు కావలెను. జీ.12,000. 3. డ్రైవర్స్ కావలెను. TATA ACE/ దోస్త్ వాహనములు నడుపుటకు తగిన లైసెన్స్ కల్గినవారు కావలెను. వీరికి వయస్సు 25 సం. నుండి 35సం., జీ: 15,000 దినసరి బత్తా & వసతి ఇవ్వబడును. 4) బాడుగకు ఆటో/ఏస్/దోస్త్ వాహనములు కావలెను. ఆసక్తిగలవారు 10th ఒరిజినల్ సర్టిఫికేట్ తో ఉ.9 గం. నుండి 1.00 P.M & 6 P.M to 9 PM ఫోన్ చేయగలరు. 9704006865, 9441151651.

■హోటల్ శరవణ భవన్, తిరుపతి (కపిల తీర్థం దగ్గర) TMLబైపాస్ రోడ్డు నందు పని చేయుటకు చైనీస్, తందూరి, దోశ మాస్టర్స్, సప్లయర్స్ కావలెను. మంచి జీతం+భోజనం, రూం ఫ్రీ. 9440275999, 0877 7964066.

■తిరుపతి తిరుచానూరు రోడ్డులోని ప్రముఖ Hotel కు క్లర్క్స్, కంప్యూటర్ ఆపరేటర్ డ్రైవర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్ (M/F) కావలెను. 7207275555, 7207288887.

■Senior Accountant-with Tally-1 (M/F), Any Degree with MS office & Typewriting-3 (M/F), Company:Phoenix Industries, Chittoor, Share your CV to this Email: info@vellisgroup.com

■కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన స్త్రీ, పురుషులు, హౌస్‌కీపింగ్(స్త్రీలు),సెక్యూరిటీగార్డ్స్,సూపర్ వైజర్స్,ఫీల్డ్‌ఆఫీసర్స్,Bajajఎలక్ట్రానిక్స్(ఆఫీస్ బాయ్స్) & RTC అటెండర్స్ కావలెను. 7396016024.

■తిరుపతి తిరుచానూరు రోడ్డులోని భవిష్య డెకర్స్ షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్,సేల్స్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9966578757, 8885578757.

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్, వర్కర్స్, హౌస్ కీపింగ్ మరియు జెంట్స్ హౌస్ కీపింగ్ కావలెను. భోజనం+రూం ఫ్రీ. ✆ 9515488473.

■Wanted Teachers Primary Sal: 12 K to 15K, Higher 15K to 25K, Olympiad & IIT Campus, Mangalam, Tirupati, Fluency in English is must, Spot Appointment, ✆ 9392322270.

■Job Vacanices 1) Accounts Manager (3-5 Yrs Exp in Tally) Salary : 20k). 2) Data Operator (Exp.1yr- Salary & Incentives-15k). 3) Sales Executive (Salary -10k + Incentives) - Chittoor. 4) Sales Executive (Salary -10k + Incentives) - Srikalahasti. Vijaya Bharati Automobiles Pvt Ltd TATA Passenger car dealer Tirupati. Cont : 98661 96669

■Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswa shanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

■ చిత్తూరులో టీ సెంటర్‌కు వివిధ రకాల ఫ్లేవర్స్ టీలు, ఇరానీ టీ చేయడంలో మంచి అనుభవం ఉన్న టీ, కాఫీ మాస్టర్లు ఫాస్ట్ ఫుడ్ వంట మాస్టర్లు ,సప్లయర్లు కావలెను. 6302007450.

■Wanted ట్రావెల్ డెస్క్. మేనేజర్ Q: 10th to డిగ్రీ, ఇంగ్లీష్ & హిందీ మాట్లాడాలి,జీ:10,000 to 13,000 (12 hours) (Female only). J.K. Travels,Tirupati ✆ 8374248324, 9581141421.

■కార్పొరేట్ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు కలవు. Any Degree, జీ: 20,000 పైన (అనుభవం ప్రకారం), వయస్సు:30సం.లోపు. 82977 97197.

■MRF Tyres Show Room మదనపల్లె లో పనిచేయుటకు Experience కల్గిన Allignment Technician కావలెను. సంప్రదించండి: 9885838589.

■బ్యాంక్స్ యొక్క ఏజెన్సీ తిరుపతిలో బిజినెస్ , పర్సనల్ లోన్స్ టెలీ మార్కెటింగ్ చేయుటకు 30 మంది లేడీటెలీకాలర్స్ కావలెను.Q:డిగ్రీ,జీ: 10K +ఇన్సెంటివ్స్. పనివేళలు.9.30-6, 7666676689.

■కంప్యూటర్స్ హార్డ్‌వేర్ ఇంజనీర్ కావలెను. అనుభవం వున్న వారికి ప్రాధాన్యత, హార్డ్‌వేర్ ట్రైనింగ్ చేసిన ఫ్రెషర్స్ కూడా సంప్ర: S.V.కంప్యూటర్స్, తిరుపతి, 8317509381.

■ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్స్ నాలెడ్జ్ కలిగి తమిళ్ చదవటం మాట్లాడటం వచ్చినవారు స్త్రీ/పు కావలెను. సంప్ర: S.V. మ్యారేజి లింక్స్,తిరుపతి, 8317509381.

■తిరుపతిలోని ప్రముఖ డయాగ్నస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ (Only Male) కావలెను. సంప్రదించండి: 944046 9718, 99631 39841.

■ తిరుపతి రెడ్డి రెడ్డి కాలనీలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు OT స్టాఫ్, నర్సింగ్ సిస్టర్స్, ఫార్మసిస్ట్ స్టాఫ్, రిసెప్షనిస్ట్ స్టాఫ్ కావలెను. 90007 99985, 91770 00231.

■ గూడూరు నరసింగరావుపేటలోని శ్రీగురుసాయి మందిర్‌కు ఇద్దరూ పూజారులు కావలెను. ఆసక్తి కరమైన జీతం & ఇంటి బాడుగ ఇవ్వబడును. సంప్రదించండి: 98480 96622, 93926 44167.

■ డాక్టర్స్ ఫార్మసీ మెడికల్ షాపు నందు శ్రీకాళహస్తి,గూడూరు,సూళ్లూరుపేట, నాయుడుపేట నందు పని చేయుటకు అనుభవం గల వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం.Exp: 1 Year సంప్ర దించండి: 76720 36639, 8688 772277.

■ WANTED Sales Executives, Mechanics Intrested Candidates Can Walk in Sri Durga Motors, SV Auto nagar, Reniguta Road, Tirupati. Cell: 9059927027.

■ Urgent Requirement BSC Nursing, GNM, ANM, Inter, 10th, Care Takers (M/F) Ex & Freshers. SSK Home Health Care Agency Tirupati. Ph : 70137 98645, 76708 26890

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 16,000/- ✆ 96405 28899, 96406 48899

■ తిరుపతి మరియు చిత్తూరు జిల్లా నందు ప్రముఖ సంస్థలు, హోటల్, హాస్పిటల్స్ యందు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ కంప్యూటర్ స్టాఫ్ కావలయును. పేరు నమోదుకు భారత్ ట్రస్ట్ ఆఫీస్. ఫోన్ : 98484 24106, 9100223079

■ శ్రీరామ్ ఫైనాన్స్ లి. బ్రాంచిలు నందు & మండలాలవారిగా పనిచేయుటకుField Executives కావలెను. డిగ్రీ కల్గి 28సం.లు యువకులు కావలెను. జీతం:15,000 +ఇన్సెం టివ్, టూ వీలర్ మస్ట్. సంప్ర:kavitha.pasupulet@shriramfinance.me ✆ 9121152397.

■ Urgently Required Experienced ANM / GNM (F) and Lab.Technician (M). Contact with Biodata. Nagamma Hospital. Bhavani Nagar. Tirupati. 9440076030,8790348027.

■ చిత్తూరులో 70 సం॥ మహిళకు తోడుగా వుంటూ ఇంటి పని & వంట పనిచేయు 30 సం॥లు పై మహిళ కావలెను, ఉచిత భోజనం, వసతితోపాటు తగిన జీతం. ✆ 70137 76656, 90323 79045

■ New Metro Multi Speciality Hospital in Chittoor Requires B.Sc (Nursing) / GNMS-2, Attractive Salary based on Experience,9441035106, 9493047379.

■ Indusind Bankతిరుపతి,పుత్తూరు ఏరియాలలో పనిచేయుటకు 2 వీలర్ లోన్స్ చేయుటకు Exp Sales Executives, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.PTR: 9666260546, TPT: 9959453228

■ తిరుపతిలో ప్రముఖ హోటల్/లాడ్జికి హోటల్ రిసెప్షనిస్ట్‌లు (పు), ఫ్లోర్ సూపర్‌వైజర్లు (పు), అ: డిగ్రీ/ఇంటర్‌తోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం, రూం సర్వీస్ బాయ్స్ (పు) అ: 10th, 9246873222.

■ తిరుపతిలో ఇంటిపని, వంటపని చేయుటకు అనుభవము కల్గిన ఏలాంటి బాధ్యతలు లేని ఆడవారు కావలెను. ఉచిత వసతి, భోజనం, ఆకర్షణీయమైన జీతం.79950 95999.

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (tower ac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ సెక్యూరిటీఫీల్డ్‌లో మార్కెటింగ్ & ఆపరేషన్స్‌లలో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. 30వేలు జీతం+20వేలు ఇన్సెంటివ్స్&TA, DA. Mega Force Security,Nellore. సంప్ర:76800 77930.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్: 7995365999.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 63500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.